# తలచుకుందాం!
# ప్రేమతో

డా॥ యలమంచిలి శివాజీ

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1 | విలువలే మహాత్ముని ఆయుధాలు | 27 |
| 2 | మనుగడకోసమే మతం! | 30 |
| 3 | "పూర్ణ పురుషుడు" రాజాజీ | 35 |
| 4 | లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ | 41 |
| 5 | నిబద్ధతకు నిలువెత్తు రూపం మినూ మసానీ | 45 |
| 6 | గ్రామీణ భారతనాయకుడు చరణ్ | 49 |
| 7 | ప్రజల మనిషి రంగాజీ | 53 |
| 8 | ఇందిర లేని ఇండియా | 56 |
| 9 | దేశ రాజకీయాలపై చెరగని సంతకం చంద్రశేఖర్ | 59 |
| 10 | నిబద్ధతకు మారుపేరు కె.ఆర్. నారాయణన్ | 62 |
| 11 | సమతకూ, మమతకూ నిలువెత్తు సాక్ష్యం దండావతే | 65 |
| 12 | అభినవ కర్ణుడు కరుణానిధి | 68 |
| 13 | బహుముఖ ప్రజ్ఞాశాలి మురసోలి మారన్ | 72 |
| 14 | నీతిబద్ధ రాజకీయాల "రౌతు" లచ్చన్న | 75 |
| 15 | ఉద్యమాలే సుంకరకు ఊపిరి! | 78 |
| 16 | రాజర్షి "రాజన్న" | 81 |
| 17 | గుంటూరు చైతన్యమూర్తి నడింపల్లి | 84 |
| 18 | హరిత విప్లవ పితామహుడు నార్మన్ బోర్లాగ్ | 88 |
| 19 | నిత్య కృషీవలుడు ఈదుపుగంటి | 92 |
| 20 | విలువలే ఊపిరిగా జీవించిన శివలెంక | 96 |
| 21 | విలువలనే నమ్ముకున్న ఎన్. విజయరాజకుమార్ | 99 |

| | | |
|---|---|---|
| 22 | పాత్రికేయ ఆచార్యులు శ్రీ పుల్లయ్య | 104 |
| 23 | వడ్డెంపూడి రచనల్లో వాడి, వేడి జాస్తి | 109 |
| 24 | సమత – మమతల ప్రయోక్త క్యాస్ట్రో | 112 |
| 25 | వి.వి. కృష్ణారావుగారి అంతరంగం కూడా అంతే స్వచ్ఛం | 115 |
| 26 | పదహారణాల గాంధేయవాది మంతెన | 119 |
| 27 | తెల్ల కోటు తీసేసి నల్ల కోటు వేసుకున్న శ్రీ ఆచంట | 121 |
| 28 | తెనాలి మట్టి పరిమళం నన్నపనేని | 124 |
| 29 | జాగర్లమూడివారి గీతోపదేశం....! | 126 |
| 30 | నేనెరిగిన నాగినేని | 132 |
| 31 | ఆదర్శ మహిళ భారతీదేవి | 135 |
| 32 | సార్థకజన్ముడు విద్యావనం వెంకటేశ్వరరావు | 138 |
| 33 | మావైయల్పీ | 141 |
| 34 | ఆది పరాశక్తులు మన ఆడపడుచులు | 144 |
| 35 | ఆశయం కోసం జీవించిన ఎస్.వి. రాజు | 149 |
| 36 | స్త్రీ ధన్వంతరి | 152 |
| 37 | ఆంధ్రరాష్ట్ర సాధనే కాకానికి అసలు నివాళి | 155 |

# విలువలే మహాత్ముని ఆయుధాలు

జలియన్ వాలాబాగ్ ఊచకోత... చరిత్రపుటలు ఎర్రబడిన దుస్సంఘటన. జనరల్ డయ్యర్ అమానుషంగా కాల్పులు జరిపి వందలాదిమందిని పొట్టనబెట్టు కున్నాడు. అక్కడ పర్యటించిన మహాత్ముడు దివంగతులైన వారికి శ్రద్ధాంజలిగా అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు ఆ సంవత్సరం డిసెంబరులో (1919) అమృత్‌సర్‌లో జరుపుతామని ప్రకటించారు. కాల్పులను ఖండిస్తున్న తీర్మానం విషయ నిర్ణయ సంఘంలో చర్చకొచ్చింది. సైనికుల అమానుషమైన కాల్పులతోపాటుగా జనసమూహం హింసాత్మక చర్యలకు పాల్పడడాన్ని కూడా ఖండిస్తూ మహాత్ముడు విషయ నిర్ణాయక సమావేశం తీర్మానానికి సవరణ చేర్చారు. దానిని చూసిన సభ్యులు తాడెత్తున మండిపడ్డారు. బ్రిటన్‌కు చెందిన అనిబిసెంట్ ఈ తప్పుడు రాతలు రాసి ఉంటుందని పంజాబ్ కేసరి లాలాలజపతిరాయ్ బహిరంగంగానే విమర్శించారు. బాలగంగాధర తిలక్, దాదాభాయి నౌరోజీ, బిపిన్ చంద్రపాల్ వంటి పెద్దలందరూ కూడా లయ కలిపారు. తీర్మానంలో మొదటి భాగాన్ని మాత్రమే పెద్ద మెజారిటీతో ఆమోదించి, చివరి భాగాన్ని తిరస్కరించారు. మరునాడు ప్రతినిధుల సభలో తీర్మానాలు చర్చకు వచ్చాయి. ఈ తీర్మానాన్ని పునఃపరిశీలించాల్సిందిగా అధ్యక్షులుగా ఉన్న మోతీలాల్ నెహ్రూకు గాంధీజీ విజ్ఞప్తి చేశారు. దానిపై సవరణ ప్రతిపాదించడానికి అనుమతి కోరాడు. సభ యావత్తూ ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఉన్న విషయం గాంధీజీకి తెలుసు. ఆయన తన వాదన వినిపించడానికి ఉపక్రమించారు. 'భారత మాత బిడ్డలెవరూ ఇటువంటి దుర్మార్గమైన తీర్మానం చేయరన్న విమర్శలు విన్నాను. పైగా మన ప్రజలు చేసిన పనులను మనం విమర్శించడమేమిటన్న వాదన కూడా సభికులనుంచి వచ్చింది. ప్రభుత్వం విధించిన నిషేధాజ్ఞలను ఉల్లంఘించి జనం పెద్ద ఎత్తున జలియన్‌వాలాబాగ్‌లో జమకావడం నిజం కాదా? ఆ జన సమూహం హింసను ప్రేరేపించడం వాస్తవం కాదా? దానిని ఖండించకుండా, కేవలం సైనికుల కాల్పులను మాత్రమే ఖండించి మిన్నకుండడం న్యాయమేనా? కాంగ్రెస్ సౌధాన్ని నిలబెడుతున్న మూలస్తంభాల్లో సత్యం, అహింస కూడా ఉన్నాయి. వాటిలో ఏ ఒక్కటి